RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 160 పేజీలు - 08 గురువారం 07 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు
# ఆమోదం

- కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్
- ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్
- కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 06:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను మిగతా2లో...



# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

- -141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచన
- 95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం
- రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి



## అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో
# తడిసిన ధాన్యం

**తొలి అక్షరం/జయశంకర్ భూపాలపల్లి,మే 06:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వడ్లు, మొక్కజొన్నలు నీటిపాలయ్యాయి. ప్రభుత్వం వడ్లు , మక్కలు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో రైతులు కల్లాల్లో రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసుకున్నారు. ఈ క్రమంలో అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. జిల్లాలో సుమారుగా 20.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యధికంగా మల్హార్,

మిగతా2లో...

## తిరుమలలో పరిపాలనా
# భవన నిర్మాణం

- ●టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా శోభరాజ్ ●టిటిడి పాలకమండలి కీలక నిర్ణయాలు



**తొలి అక్షరం/తిరుమల,మే 06:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంది. భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా పలు అంశాలపై ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు తిరుమలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపనున్నాయి. తిరుమలలోని వరహస్వామి గెస్ట్ హౌస్-1 అభివృద్ధి పనుల కోసం రూ.3.6 కోట్ల నిధులు కేటాయించారు. అలాగే తిరుమలలో పరిపాలన భవనం నిర్మాణానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అలిపిరి వద్ద బస్సుల తనిఖీ కోసం రూ.4.5 కోట్లతో షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాంస్కృతిక రంగంలో భాగంగా ప్రముఖ మిగతా2లో...

## విజయ్‌కు తమిళ
# గవర్నర్ షాక్

- 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
- మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన
- పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
- గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
- నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత

**తొలి అక్షరం/చెన్నై,మే 06:** టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు



ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్లు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో మిగతా2లో...



# నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

- మంత్రివర్గంలో నితీశ్ తనయుడు నిశాంత్

**తొలి అక్షరం/పాట్నా,మే 06:** బీహార్‌లో ఈనెల 7న గురువారం కీలక మంత్రివర్గ విస్తరణ జరుగనుంది. గాంధీ మైదానంలో పెద్దఎత్తున ప్రమాణస్వీకార కార్యాక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నారు. బిహార్ మాజీ మిగతా2లో...

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

●రైతులను వంచించిన రేవంత్, రాహుల్ ●రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు ●రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది ●కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం ●బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం ●రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/వరంగల్,మే 06:** రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మిగతా2లో...

## వైద్యారోగ్య శాఖలో
# 18 వేల ఉద్యోగాల భర్తీ

- నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక
- కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



**తొలి అక్షరం/సంగారెడ్డి,మే 06:** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, మిగతా2లో...

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

- ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు: రౌండ్ టేబులు సమావేశంలో కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 06:** ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య - ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాద్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. మిగతా2లో...



## భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి
# బాధ్యతల స్వీకారం

- గవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 06:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి. శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని 8 వ ఫ్లోర్ లో ఈ బాధ్యతలను చేపట్టారు. మిగతా2లో...



# తిరుమలలో పరిపాలనా భవన నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

కళాకారిణి శోభరాజ్‌ను టీటీడీ ఆస్థాన విద్వాం సురాలిగా నియమించారు. ఇక సత్యసాయి జిల్లా లేపాక్షిలో కళ్యాణ మండపం నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. టీటీడీ ఉద్యోగుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు దర్శనం, లడ్డు కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. అలాగే ఉద్యోగుల హెల్త్ స్కీం రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధి పనులపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం ఇచ్చే నిధులను రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పెంచుతూ టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని పెంచేందుకు తిరుమలలో 51 ప్రాంతాలకు ఆధ్యాత్మిక పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇక వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని మే 1 నుంచి జూలై 15 వరకు సిఫార్సు లేఖలను స్వీకరించకూడదని టీటీడీ నిర్ణయించింది. అదనంగా ఖమ్మంలో 20 ఎకరాల్లో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో ఆలయ నిర్మాణానికి ఇచ్చిన 20 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకో వడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా 7న విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయ నున్నారు. ఇందు కోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమా రు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏ ర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవికే వర్గాలు చెబుతు న్నా రు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడం తో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క - సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్ గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 06:** ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ ప్రక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు ప్రక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా.సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంది. జేడీయూ నేతలు మంగళవారం రాత్రి జరిపిన సమావేశంలో ప్రభుత్వంలో చేరాలని నిశాంత్‌ను ఒప్పించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి పాట్నా వచ్చిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహా, జేడీయూ నేతలు ప్రస్తుతం 7 సర్క్యులర్ రోడ్డులోని నితీశ్ కుమార్ నివాసంలో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో మంత్రుల తుది జాబితాను ఆమోదించనున్నట్టు తెలుస్తోంది. చాలాకాలంగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న నిశాంత్ ప్రభుత్వంలో చేరేందుకు కూడా తొలుత నిరాకరించారు. అయితే మంగళవారంనాడు జరిగిన జేడీయూ సమావేశంలో సీనియర్ నేతలు ఆయనను ప్రభుత్వంలో చేరేందుకు ఒప్పించినట్టు తెలిసింది. ప్రభుత్వంలో ఆయన చేరడం పార్టీకి, రాష్ట్రానికి కూడా కీలకమని నచ్చచెప్పినట్టు సమాచారం. నిశాంత్ ప్రస్తుతం ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు, నితీశ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల ఫీడ్‌బ్యాక్‌ను సేకరించేందుకు పలు జిల్లాల్లో 'బిహార్ గుడ్‌విల్ యాత్ర' జరుపుతున్నారు. ఆయన గత మే 8న లాంఛనంగా జేడీయూలో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ఆయనకు సభ్యత్వాన్ని అందజేశారు. కాగా, బిహార్ మంత్రివర్గ విస్తరణలో 27 మందికి చేటు కల్పించనున్నారు. బీజేపీ నుంచి 12 మంది, జేడీయూ నుంచి 11 మంది, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నుంచి ఇద్దరు, హెచ్ఏఎం, ఆర్ఎల్ఎస్పీ నుంచి చెరొకరికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

# భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

శివధర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్సర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఐ జి పి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్‌ను భారత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో తడిసిన ధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

మహాదేవపూర్, పలిమెల మండలాల్లో వర్షపాతం నమోదయింది. ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఓరుగల్లు పర్యాటక మకుటంలో
# మరో చారిత్రక వజ్రం

- ఎల్పీజీ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు
- హెరిటేజ్ భవన్‌గా 139 ఏళ్ల నాటి కలెక్టర్ బంగ్లా
- పర్యాటక రంగానికి కొత్త ఊపునిచ్చే నిర్ణయం
- రూ.2 కోట్లతో అద్భుతంగా పునరుద్ధరణ పనులు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),మే6:** కాకతీయుల కళా వైభవానికి నిలయమైన ఓరుగల్లు నగరంలో మరో చారిత్రక రత్నం పర్యాటకులకు అందుబాటులోకి రానుండటం హర్షణీయమని ఎల్పీజీ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.హనుమకొండలోని అత్యంత పురాతనమైన సుబేదారి కలెక్టర్ బంగ్లా ను హెరిటేజ్ భవన్‌గా మార్చాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పర్యాటక రంగానికి కొత్త ప్రాణం పోస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ భవనానికి ఉన్న చారిత్రక నేపథ్యాన్ని గుర్తు చేశారు.

### 139 ఏళ్ల చెక్కుచెదరని నిర్మాణం:

1886లో బ్రిటీష్,నిజాం కాలంలో నిర్మితమైన ఈ భవనం నాటి పాలనా వైభవానికి ప్రతీక అని వెంకటేశ్వరరావు కొనియాడారు.13 ఎకరాల విస్తీర్ణంలో, 22 గదులతో,అద్భుతమైన శాండ్లియర్లు, చెక్క మెట్లతో కూడిన ఈ నిర్మాణం ఇప్పటికీ అబ్బురపరుస్తోందని తెలిపారు.1853లో సాలార్ జంగ్-I సంస్కరణలతో ఏర్పడిన సుభాలకు ఇది కేంద్రంగా ఉండటం వల్లే ఈ ప్రాంతానికి సుబేదారి అనే పేరు స్థిరపడిందని ఆయన వివరించారు.

### సాంప్రదాయ పద్ధతిలో పునరుద్ధరణ:


చారిత్రక కట్టడం సహజత్వాన్ని దెబ్బతీయకుండా రూ. 2 కోట్ల వ్యయంతో జరుగుతున్న పునరుద్ధరణ పనుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.సిమెంట్‌కు బదులుగా పాత కాలపు డంగ్ సున్నం తో గోడలకు మరమ్మతులు చేయడం విశేషమన్నారుఈ ప్రాంగణంలో పర్యాటకుల కోసం లైబ్రరీ,ఫుడ్ కోర్ట్, సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేయడం వల్ల సందర్శకులకు మెరుగైన అనుభూతి లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### 43 మంది కలెక్టర్ల వారసత్వం:

1950 నుండి జిల్లా కలెక్టర్ల అధికార నివాసంగా ఉన్న ఈ భవనంలో ఇప్పటి వరకు 43 మంది కలెక్టర్లు నివసించి పాలన సాగించారని ఇది కేవలం కట్టడమే కాదు జిల్లా పరిపాలనా చరిత్రకు సజీవ సాక్ష్యమని పింగళి వెంకటేశ్వరరావు గుర్తు చేశారు.

### పర్యాటకానికి కొత్త దిశ:

రామప్ప, వెయ్యి స్తంభాల గుడి తరహాలోనే సుబేదారి బంగ్లా కూడా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
పనులు పూర్తయిన వెంటనే దీనిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వడం ద్వారా వరంగల్ చారిత్రక వైభవం ప్రపంచవ్యా ప్తంగా గుర్తింపు పొందుతుందని ఆయన ఆకాంక్షించారు.



ఎల్పీజీ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు

# పాదచారుల బాటలో 'ట్రాఫిక్' వేట







- పాదచారుల భద్రతే ముఖ్యం
- ఫుట్‌పాత్ ఆక్రమణలపై ఉక్కుపాదం
- ఒక్క రోజే 516 కేసులు.. రూ.74,900 జరిమానా
- మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ-1 కె.రాహుల్ రెడ్డి,ఐపీఎస్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),మే6:** రహదారులపై పాదచారుల స్వేచ్ఛా కదలికలు,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ ఆదేశాల మేరకు మల్కాజిగిరి, తిరుమలగిరి డివిజన్ల వ్యాప్తంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు ట్రాఫిక్ డీసీపీ-I కె.రాహుల్ రెడ్డి, ఐపీఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### తనిఖీల వివరాలు:

తిరుమలగిరి,మల్కాజిగిరి డివిజన్ల లోని ప్రధాన రహదారులపై ఈ డ్రైవ్ కొనసాగింది. ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వ్యాపారులు, రోడ్లపై అడ్డంగా ఉన్న వాహనాలు,అనధికార పార్కింగ్‌లను గుర్తించి తొలగించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 516 కేసులు నమోదు చేసి, రూ. 74,900 జరిమానా విధించినట్లు డీసీపీ పేర్కొన్నారు.

### ప్రమాదాల నివారణకే ఈ చర్యలు:

ఫుట్‌పాత్‌ల ఆక్రమణ వల్ల పాద చారులు ప్రాణాలకు తెగించి రోడ్డుపైకి రావాల్సి వస్తోందని, దీనివల్ల ముఖ్యంగా రద్దీ సమయాల్లో ప్రమాదాలు,ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయని డీసీపీ రాహుల్ రెడ్డి వివరించారు.

Special Drive Cases on Footpath encroachment(39B Cases) on 06-05-2026

| SI. No. | Police Station | 39B Cases (Footpath encroachment) | |
|---|---|---|---|
| | | Cases | Amount |
| 1 | Malkajgiri Tr PS | 39 | 3900 |
| 2 | Gopalpuram Tr PS | 110 | 29400 |
| 3 | Jawaharnagar Tr PS | 31 | 3700 |
| Malkajgiri Tr. Div. | | 180 | 37000 |
| 4 | Trimulgherry Tr PS | 80 | 9400 |
| 5 | Alwal Tr PS | 88 | 11000 |
| 6 | Begumpet Tr PS | 168 | 17500 |
| Trimulgherry Tr. Div. | | 336 | 37900 |
| Grand Total | | 516 | 74900 |

### కఠిన చర్యలు తప్పవు:

దుకాణదారులు, వ్యాపారులు ఎవరూ కూడా ఫుట్‌పాత్‌లను ఆక్రమించకూడదని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఆక్రమ ణలను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ఇటువంటి స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని ఆయన వెల్లడించారు.


# బిజెపి చలో పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభను జయప్రదం చేయండి

- బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ పిలుపు...




**తొలి అక్షరం/వలిగొండ, మే 06:** వలిగొండ మండల కేంద్రంలో బోళ్ల సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా శ్రీ పాశం భాస్కర్ గారు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు వలిగొండ మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నీ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుటకు ఈ 10 తేదీన సుమారు 7152 కోట్ల తో అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని, రాబోయే రోజులలో తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, అదేవిధంగా తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు కందుల తానేష, మంద నరసింహ, రాస వెంకట్, మైసొల్ల రామ నర్సు ,మండల ఉపాధ్యక్షులు మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు లింగస్వామి గౌడ్, గంగ దారి దయాకర్, పిన్నింటి నరేందర్ రెడ్డి ,మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, వార్డ్ మెంబర్ దంతూరి అరుణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామచంద్రం, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు వట్టి పల్లి సంతోష్, సైదుల్ రెడ్డి, రాజేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట మే 6;** రామన్నపేట మండలం నీర్నాముల గ్రామానికి చెందిన సుర్వి.సత్తయ్య కుమార్తె వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని జేపీ గార్డెన్ లో జరగగా అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లి వాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ నాయకులు ఆవుల నరేందర్ బొల్లం సతీష్ ఆవుల శ్రీధర్ ఆవుల భగవంతం యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్ కె చాంద్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు



**తొలి అక్షరం/రామన్నపేట, మే6:** మలిదశతెలంగాణ ఉద్యమకారుడు కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన అయిలపురం స్కైలాబ్ కుమార్తె వివాహ వేడుకలు స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్లో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కె చాంద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల శంకర్ రాష్ట్ర నాయకులు గడ్డం యాదగిరి, వరికల్ గోపాల్మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఇమామ్ సాబ్ మాజీ మండల ఉపాధ్యక్షులు మద్దెగల్ల నరసింహ ఉద్యమ నాయకులు మురళి, కైరంకొండ సంతోష్, దండిగా.నరసింహ తదితరులు పాల్గొన్నారు.


# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్లవాడ సోసైటీ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,సోసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు,సర్పంచ్ సశీతోష్ గాంధీ మార్కెట్ డైరెక్టర్ దుడిమెట్ల కొమురయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు సుంకరబోయిన రాజశేఖర్, రెడ్ల వాడ సోసైటీ సి ఈ ఓ మోడెం సురేష్, సోసైటీ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నరు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

**తొలి అక్షరం/రామన్నపేట మే 6:** కట్టంగూర్ మండలం లిఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులులికనుకుల జాన్ రెడ్డి కుమారుడి వివాహమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిసుంకరబోయిన నరసింహ యాదవ్ కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాదా లింగస్వామి గౌడ్ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గడుసు శంకర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుసాయిలు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులువెంకట్ రెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**● చేసిన నెక్కొండ టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తొలి అక్షరం/రామన్నపేట మే 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ లో ఐ కే పి వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, కొనిజెటి బిక్షపతి రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మార్కెట్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు ఏపీఎం రాపాక కిరణ్ కుమార్ మండల సమాఖ్య జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రజిత తౌపనపల్లి సర్పంచ్ చాగంటి మమత తిరుమల్ రెడ్లవాడ సోసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి కొత్తపల్లి రత్నం బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్ సి సి మంజుల వి వో ఏ దివ్య మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్ డప్పు వెంకన్న చంద్రు తదితరులు పాల్గొన్నరు.

# యధాతధంగా మళ్ళీ పదవి బాధ్యతలు చేపట్టిన నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, పాలకవర్గం








**తొలి అక్షరం/నెక్కొండ మే 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రస్తుత పాలకవర్గాలను తొలగించి, అఫీషియల్ పర్సన్ ఇన్చార్జిలుగా అధికారులను నియమించడానికి వ్యతిరేకిస్తూ పిఏసిఎస్ చైర్మన్లు మరియు పాలకవర్గం హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై వాదోపవాదాల అనంతరం పాలక వర్గాలను తొలగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు తప్పు పట్టింది. దానిపై జారీ చేసిన జీవోను సైతం సస్పెండ్ చేసింది. దీంతో ప్రభుత్వం జారీ చేసిన 597 జీవోను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. చివరకు 11- 2- 2025 రాష్ట్ర వ్యాప్తంగా ఏ పాలకవర్గం అయితే ఎక్స్టెన్షన్ తీసుకున్నదో వారందరినీ కూడా మళ్లీ ప్రభుత్వం నుండి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు నియమించాలని/ కొనసాగించాలని గత నెల 29వ తేదీన రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. దీనికి ప్రభుత్వ మరియు పిటిషనర్ తరఫున న్యాయవాదులు సమ్మతం తెలపడంతో కథ సుఖాంతమైంది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు రాష్ట్ర ఆర్ సి ఎస్ ఉత్తర్వులు మరియు డిసిఒ కార్యాలయం ఆదేశాలతో నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో చైర్మన్ మారం రాము , పాలకవర్గ సభ్యులు హాజరై తమ పదవి బాధ్యతలు స్వీకరించారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న వేముల



**తొలి అక్షరం/రామన్నపేట మే 6:** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన బొంత మల్లేశం వివాహ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంత మల్లేశం బండ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చేసిన నెక్కొండ టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.**



**తొలి అక్షరం/నెక్కొండ మే 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అలంకానిపేట లో సోసైటీ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,కొనిజెటి బిక్షపతి రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ మార్కెట్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, అలంకానిపేట సర్పంచ్ రాంపెల్లి నిరోష శ్రవణ్ గౌడ్ రెడ్లవాడ సోసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి కొత్తపల్లి రత్నం బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్ ఒఎ సెల్ మండల అధ్యక్షులు ఇదంపాక ప్రకాష్ ఎడ్ల సురేందర్ అన్వేష్ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దయాకర్ రైతులుతదితరులు పాల్గొన్నరు.

## మల్లం ముత్తమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన విక్రమ్

**తొలి అక్షరం/రామన్నపేట మే 6:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో మల్లం. ముత్తమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ గర్దాసు విక్రమ్‌లిమల్లం ముత్తమ్మ మృతుదేహానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలోకాటపెల్లి సిద్ధమ్మ యాదయ్య మాజీ సర్పంచ్,బి ఆర్ ఎస్ కార్యదర్శి రవ్వ నర్సింహా, సింగణబోయిన జంగయ్య యాదవ్ మాజీ ఉపసర్పంచ్,మల్లం వెంకటేష్,మల్లం శ్రీరాములు,కాటపెల్లి మహేష్,గర్ధాస్ శ్రీకాంత్, గర్ధాస్ సాయి,తదితరులు పాల్గొన్నారు



## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**తొలి అక్షరం/రామన్నపేట మే 6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలు పై సోమవారం నుండి శనివారం వరకు రైతు వారంగా ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా గురువారం ఉదయం 9 గంటలకు పట్టణ కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాన్ని మండలంలోనీ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విద్యుత్ శాఖ ఏఈ యం.కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు సౌర విద్యుత్ వినియోగం, పీఎం కుసుమ పథకంల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు.

## గ్రంథాలయ చైర్మన్‌గా వెన్నం నియామకం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 6:** మహబూబాబాద్ గ్రంథాలయ చైర్మన్ గా వెన్నం శ్రీకాంత్ రెడ్డి నియామకం పట్ల పలువురు నేతలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన సేవా తపన కార్యకర్తలకు స్ఫూర్తి. ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర నాయకత్వానికి నిదర్శనం. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొండంత అండ నమ్మకానికి ప్రతీక. కష్టకాలంలో తోడుగా నిలిచే ధైర్యం నిజమైన నాయకుడి లక్షణం. ప్రజల పట్ల అంకితభావం,

వినయం ఆయన ప్రత్యేకత.. ముందుకు నడిపించే విజన్ భవిష్యత్తుకు దారిదీపం.. సీఎం రేవంత్ రెడ్డికి నమ్మిన బంటువు..లిపలువురు నేతలు కొనియాడారు.

## మాజీ కౌన్సిలర్ చింటూ కుటుంబాన్ని పరామర్శించిన అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్,మే 06:** తల్లిని కోల్పోయిన మాజీ కౌన్సిలర్ చింటూ మరియు వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాతృవియోగంతో ఉన్న కుటుంబానికి గాఢ సానుభూతి వ్యక్తం చేసి, ఈ కష్ట సమయంలో ధైర్యంగా నిలవాలని ఓదార్పు పలికారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, వెంకట్రాం రెడ్డి, రంగయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## కేటీఆర్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

**- ఓపెన్ చర్చకు సిద్ధమని,ప్రజల ముందు చర్చిద్దామని సవాల్ విసిరిన నాయిని**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,టీపీసీసీ నాయకులు,డీసీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించిందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రైతు రుణమాఫీ వంటి కీలక నిర్ణయాలను అమలు చేశామని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేకపోయింది. ఇప్పుడు రెండేళ్లలోనే అమలు చేస్తున్న మా ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదు అని అన్నారు. రాష్ట్రంలో అశాంతి సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని,అలాంటి చర్యలను ప్రభుత్వం సహించబోదని హెచ్చరించారు. కేటీఆర్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. అసత్య ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు అని విమర్శించారు. అవసరమైతే ప్రజల ముందు ఓపెన్ చర్చకు సిద్ధమని,రైతులకు ఎవరు ఏమి చేశారో చర్చిద్దామని సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ 80 శాతం పైగా పూర్తి చేశాం. ధాన్యం కొనుగోలు వ్యవస్థను మెరుగుపరచి రైతులకు న్యాయం చేస్తున్నాం అని తెలిపారు. గతంలో రైతులకు నకిలీ విత్తనాల సమస్యలు,కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఎయిర్‌పోర్ట్,అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వంటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లామని తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం అభివృద్ధి వేగంగా జరుగుతోందని అన్నారు. ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. నిర్మాణాత్మక సూచనలు ఇస్తే స్వాగతిస్తాం. కానీ అసత్య ప్రచారం,అవమానకర వ్యాఖ్యలు చేస్తే కఠినంగా ఎదుర్కొంటాం అని హెచ్చరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,టీపీసీసీ నాయకులు,డీసీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ విగ్రహాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మంత్రి పొంగులేటికి వినతి

**● కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రహమతుల్లా మహమ్మద్**



**తొలి అక్షరం /హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ కలెక్టర్ బంగ్లా ఎదుట ఉన్న మాజీ ముఖ్యమంత్రి,దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి (వైఎస్ఆర్) విగ్రహాన్ని పునరుద్ధరించాలని హనుమకొండ ఆర్ & బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ ఐ & పి ఆర్ మంత్రి,వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరుతూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రహమతుల్లా మహమ్మద్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రహమతుల్లా మహమ్మద్ మాట్లాడుతూ...2013 సంవత్సరంలో గుర్తుతెలియని వ్యక్తులు కలెక్టర్ బంగ్లా ఎదుట,సుబేదారి పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని తెలిపారు. వైఎస్ఆర్ తెలంగాణ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మహానేత అని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు,ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను పొందే అవకాశం కల్పించారని గుర్తుచేశారు. ఈ పథకాలు ఆర్థికంగా బలహీన వర్గాల జీవితాల్లో విశేష మార్పును తీసుకువచ్చాయని అన్నారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని,కరువు ప్రాంతాలకు నీటి భద్రత కల్పించేందుకు జలయజ్ఞం కింద అనేక సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించిన దూరదృష్టి నాయకుడు వైఎస్ఆర్ తెలిపారు. గ్రామీణ అభివృద్ధి,రైతు సంక్షేమం,మౌలిక వసతుల అభివృద్ధిపై ఆయన చూపిన ప్రత్యేక దృష్టి తెలంగాణ అభివృద్ధికి బలమైన పునాది వేసిందని అన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని,ప్రజాకేంద్రీకృత పాలన అందించిన నాయకుడిగా వైఎస్ఆర్ చిరస్మరణీయులని పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న నాయకుడిగా ఆయన వారసత్వం నేటికీ ప్రేరణనిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ విగ్రహాన్ని అదే ప్రదేశంలో పునరుద్ధరించాలని,అలాగే 2026 జూలై 8న జరిగే ఆయన జయంతి నాటికి విగ్రహ పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరుతూ రహమతుల్లా మహమ్మద్ వినతిచేశారు.

# ధర్మాచరణ కోసమే నారదుడు



### • ఘనంగా నారద జయంతి వేడుకలు • విశిష్ట సేవా పురస్కారం అందుకున్న బూరం ప్రశాంత్

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** మహర్షి నారదుడు ధర్మాచరణ పరాయణుడని, అందరూ అనుకున్నట్టు కలహ భోజనుడు కాదని,నిజానికి ఆయనే మొదటి పాత్రికేయుడని చాలామందికి అవగాహన లేదని,పైగా ఈ మహర్షిని కార్టూన్ల రూపంలో నవ్వులపాలు చేసేందుకు ప్రయత్నించారని హైదరాబాదులో జరిగిన నారద జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు పేర్కొన్నారు.సమాచారభారతి ఆధ్వర్యంలో కోఠీలోని వైఎంఐఎస్ హాలులో జరిగిన నారద జయంతి ఉత్సవంలో పాత్రికేయ రంగంలోని వివిధ విభాగాలకు చెందిన పలువురు జాతీయవాద జర్నలిస్టులకు పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది.పురస్కారాలను అందుకున్నవారిలో 'వార్త' దినపత్రిక సంపాదకులు దామెర్ల సాయిబాబా,సీనియర్ జర్నలిస్ట్ జంధ్యాల శరత్ బాబు,మహిళా జర్నలిస్టు-వీడియో బ్లాగర్ వల్లీ పద్మాంజలి (అంజలి),సీనియర్ కార్టునిస్ట్ సరస్వతుల రామ నరసింహం (సరసి), ఐన్యూస్ చానెల్ వరంగల్ బ్యూరో చీఫ్ బూరం ప్రశాంత్,రాజ్ టీవీ న్యూస్ చీఫ్ ఎడిటర్ లక్ష్మి ఉన్నారు.వీరికి సమాచార భారతి అధ్యక్షులు ప్రొఫెసర్ జి గోపాల్ రెడ్డి,సంస్థ ఉపాధ్యక్షులైన సీనియర్ జర్నలిస్ట్ వల్లీశ్వర్,జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి చేతుల మీదుగా సత్కారాలు,పురస్కార ప్రదానం చేశారు.అనంతరం సమాచార భారతి అధ్యక్షులు ప్రొఫెసర్ జి.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మీడియా రంగానికి ఈ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు.సమాచార భారతి మూడు దశాబ్దాలుగా భారతీయ సంస్కృతి,సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ మీడియా రంగానికి సంబంధించిన పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోందని,వక్రీకరణ జరిగిన భారతదేశ చరిత్రను సరైన దిశలో ప్రపంచానికి తెలియజేయడానికి సమాచార భారతి కృషి చేస్తున్నదని,అందులో భాగంగానే పాత్రికేయ మిత్రులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి, సోషల్ మీడియా సంగమాలు,పాత్రికేయ శిక్షణా శిబిరాలు వంటి పలు కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.జాతీయవాద పాత్రికేయుల్ని తయారు చేయడం కోసం జర్నలిజం కళాశాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వివిధ జర్నలిజం కళాశాలలకు వెళ్లిన సందర్భంలో మొట్టమొదటి పాత్రికేయుడు ఎవరు? అని అడిగినప్పుడు పాశ్చాత్యుల పేర్లు చెప్పేవారు తప్ప నారదుడి గురించి ఎవ్వరూ చెప్పలేదన్నారు.కానీ మనం నారదుని పేరు చెప్పిన తర్వాత ఒప్పుకున్నారన్నారు.మరి ఇన్నాళ్ళూ ఎందుకు నిర్లక్ష్యం చేశారనే ప్రశ్నకు ఎవ్వరి దగ్గర సమాధానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పాత్రికేయులను సత్కరించేందుకు ప్రతి ఏటా సమాచార భారతి సంస్థ నారద జయంతి జరుపుతున్నదని,ఈ వేడుక ద్వారా మన సంస్కృతి,సంప్రదాయాలను మరోసారి మననం చేసుకునే అవకాశం దక్కుతుందన్నారు.అవకాశం చిక్కినప్పుడల్లా నారద మహాముని గురించి పాత్రికేయులు ప్రచారం చేయాలని కోరారు.ముఖ్య అతిథి,జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి మాట్లాడుతూ దేశం అంతరాత్మను మలిచే బాధ్యతను,దేశానికి అవసరమైన అసలైన విషయాలను గుర్తించి సమాజానికి తెలియజేసే బాధ్యతను గుర్తించే రోజు ఈ నారద జయంతి అన్నారు.జర్నలిజం అనేది ఒక ఉత్తమ రూపంగా చేసే ప్రజా సేవ అని కొనియాడారు.ఇది 'ధైర్యానికి', 'సత్యానికి','బాధ్యతాయుతమైన జర్నలిజం శక్తికి "జరుగుతున్న ఉత్సవం అన్నారు.మానవహక్కుల పరిరక్షణ,ప్రోత్సాహంలో మీడియాని కూడా భాగస్వామిగా భావిస్తున్నదన్నారు.మీడియా ఇచ్చే నివేదికలను ఎన్ హెచ్ ఆర్ సి విశ్వసిస్తుందని,మీడియా కథనాలను సుమోటోగా కూడా స్వీకరించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని తెలియజేస్తూ పోలవరం నిర్వాసితులు,సందేశ్ కాలీ సహా పలు సంఘటనలను ఉదహరించారు.ఐ న్యూస్ చానెల్ వరంగల్ బ్యూరో చీఫ్ బూరం ప్రశాంత్ స్పందిస్తూ జాతీయవాద సంస్థ సమాచారభారతి ప్రకటించిన నారద జయంతి అవార్డును పొందడం ఆనందంగా ఉందన్నారు.తాను మొదట్లో ప్రెస్ నోట్లు బాగా రాస్తున్నానని ఏబీవీపీ వారు గమనించి ప్రోత్సహించారని,అప్పటి నుంచి జాతీయవాదం వైపు తన ప్రస్థానం ప్రారంభమైందని చెప్పారు.తన వృత్తి జీవితంలో భాగంగా అందించిన సంచలన నేరెళ్ల ఘటన,వరంగల్‌లో అర్చకుడి హత్య ఘటనలను బయటకు తీసుకురావడంలో లభించిన ప్రోత్సాహం,పడిన శ్రమ,ఎన్ హెచ్ ఆర్ సి పాత్రలను ప్రశాంత్ వివరించారు.ఈ క్రమంలో మేడారం సమక్క సారక్క జాతరకి సంబంధించి చాలా ఛానెళ్లు కాకతీయులను విలన్లుగాను,సమ్మక్క సారలమ్మలను రాజులుగా చూపిస్తున్నారంటూ అది తప్పు అని నిరూపించేందుకు సమ్మక్క సారక్కల సంబంధీకులతో కూడా మాట్లాడానన్నారు.వారు సమ్మక్క సారలమ్మలను మహిమాన్విత దేవతలుగానే చెప్పారు తప్ప, కాకతీయులతో యుద్ధం చేసినట్లు మాత్రం లేదన్నారు,ఢిల్లీ సుల్తానులతో కొట్లాడినట్లు మాత్రం చెబుతున్నారన్నారు.ఈ విషయమై తప్పుడు చరిత్రతను ప్రచారం చేస్తున్నారన్న ప్రశాంత్ ఇప్పటికీ దీనిపై పరిశోధన చేస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన జర్నలిస్టు పసుపుల మన్యంకొండ కు నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో పురస్కార గ్రహీతలు,సమాచార భారతి సభ్యులు మన్నె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ పరిపాలన భవనం ప్రారంభోత్సవం,డైనింగ్ హాల్ భూమిపూజ

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ సుబేదారి లోని రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రెడ్ క్రాస్ సొసైటీలో డైనింగ్ హాల్ భూమిపూజ, పరిపాలన భవనం కు ప్రారంభోత్సవం చేశారు. తలసీమియా బాధితుల కోసం వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయి కార్యక్రమంలో పాల్గొన్నారు.అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పరిపాలన భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం హనుమకొండ రెడ్ క్రాస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిని రెడ్ క్రాస్ మార్గ్ గా నామకరణం చేసి బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...రక్తదాన సేవలు,సామాజిక సేవా కార్యక్రమాల్లో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుస్తున్న రెడ్ క్రాస్ సేవలను అభినందించారు.తలసీమియా బాధితుల కోసం నిర్మించబడుతున్న డైనింగ్ హాల్ భూమిపూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.డైనింగ్ హాల్‌ను నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు, మున్సిపల్ అధికారులకు సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ డైనింగ్ హాల్ నిర్మాణ భూమిపూజలో పాల్గొని,టైలరింగ్ సెంటర్,జనరిక్ మెడికల్ షాప్,రెడ్ క్రాస్ పరిపాలన భవనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి,వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్,కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి,రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు,జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్,పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ హెచ్. సంధ్యారాణి,బిళ్ళ రమణారెడ్డి,కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.







# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన మామిండ్ల సురేష్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా డిసిసి కార్యవర్గ సభ్యునిగా నియమితులైన 31వ డివిజన్ కు చెందిన మామిండ్ల సురేష్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పూల బొకే అందజేశారు.హనుమకొండ జిల్లా డిసిసి కార్యవర్గ సభ్యునిగా నియమించేందుకు సహకరించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం టిపిసిసి అధ్యక్షులు మహేష్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి,మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు.ఈ పదవి రావటానికి సహకరించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి,బట్టి శ్రీనివాస్,ఇ వి శ్రీనివాసరావు,31 వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు,డివిజన్ కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ...నాకు ఇచ్చిన ఈ పదవి మరింత బాధ్యతను పెంచింది అన్నారు.నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కార దిశగా అడుగులు వేస్తూ పార్టీ ప్రతిష్ట మరియు బలోపేతానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని పార్టీ ఎప్పుడు పిలిచినా ఏ పని చెప్పినా తూచా తప్పకుండా చేస్తానని చెప్పటం జరిగింది.నాకు ఈ పదవి రావడం వెనక 31 డివిజన్ ప్రజల ఆధార అభిమానాలు ఉన్నాయని అందుకుగాను ప్రజలందరికీ ఎల్లప్పుడు నేను రుణపడి ఉంటాను అని తెలిపారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

### ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ శబరిష్







**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 6:** విధుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హెచ్చరించారు.బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని గంగారం , మహబూబాబాద్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు,గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, మందుల స్టాక్, సిబ్బంది హాజరు,రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి అందిస్తున్న వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్, వారిగా వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, వేసవి తీవ్రత లో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియపరచాలని, ఓ ఆర్ ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాత, శిశు మరణాలను తగ్గించాలన్నారు, లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిఘ పెట్టి గమనిస్తూ ఉండాలని, హిట్ వే ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా చూడాలని, షెడ్యూల ప్రకారం వైద్య సేవలను కొనసాగించాలని అన్నారు.మహబూబాబాద్ మండలంలోని అమనగల్, పర్వతగిరి గ్రామాలలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సందర్శించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం కొనుగోలు చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని, ప్రస్తుతం అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అప్రమత్తం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీరు, టెంట్, చైర్స్ వైద్య సేవలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు, సహకార 151, ఐకెపి 53, మెప్మా1, గిరిజన కార్పొరేషన్ 8, శాఖల ఆధ్వర్యంలో మొత్తం (213) కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని అట్టి కేంద్రాల ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్ల లో రైతులను ఇబ్బంది పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర సంబంధిత విషయాలలో సమస్యలు ఉంటే వెంటనే 7995050789 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, తహశీల్దార్లు, బాలకిషన్, రాజేశ్వరరావు, ఎంపీడీవో వైష్ణవి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# నర్సంపేట నియోజకవర్గంలో పురాతన కాకతీయ కట్టడం కూల్చివేత

### • ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలన



**తొలి అక్షరం/నెక్కొండ మే 6:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని ఖానాపూర్ మండలం అశోక్ నగర్‌లో, సైనిక్ పాఠశాల సమీపంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థల కేటాయింపులో భాగంగా అట్టి స్థలంలో ఉన్న పురాతన కాకతీయుల కాలం నాటి కట్టడాన్ని కూల్చివేసినట్లు వచ్చిన వార్తలపై స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి చెట్ల పొదలు చదను చేస్తున్న క్రమంలో వెలుగులోకి వచ్చింది. అట్టి పురాతన కట్టడానికి పునర్నిమాణం చేపట్టుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ పురాతన కట్టడం పురావస్తు శాఖ పరిధిలో నమోదు కాలేదని తెలిపారు. అది కాకతీయుల కాలానికి చెందిన నిర్మాణంగా భావిస్తున్నందున, పురాతన వారసత్వ సంపదను పరిరక్షించేందుకు ఈస్ట్రోరియన్స్, పురావస్తు శాఖ సమన్వయంతో తగు చర్యలు చేపడతాం అని తెలిజేశారు.ఈ పరిశీలనలో నర్సంపేట ఆర్డీవో ఉమా, ఖానాపూర్ తాసిల్దార్ రమేష్ , ఆర్కియాలజీ అధికారులు , ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఇంజనీరింగ్ వారు,గ్రామస్తులు ఉన్నారు.



# ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి గ్రీన్ సిగ్నల్... ఫలించిన మంత్రి తుమ్మల కృషి“

**నిర్మాణానికి టిటిడి బోర్డు ఆమోదం**

**ఖమ్మానికి నూతన శోభ**

**ఆధ్యాత్మిక కేంద్రం దిశగా అడుగు**

**20 ఎకరాల్లో తిరుమల తరహా నిర్మాణం**

**ధ్వంసలాపురంలో భూమి కేటాయింపు**

**రెండు రాష్ట్రాల సమన్వయంతో ముందడుగు**

**భక్తులకు స్థానికంగానే శ్రీవారి దర్శనం**

**వసతి, అన్నప్రసాదం, ఆధునిక సదుపాయాలు**

**సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా ఖమ్మం అభివృద్ధి**

**‘చిన్న తిరుమల’గా అవతరించనున్న ఖమ్మం**

**పర్యాటక, ఉపాధి అవకాశాలకు ఊతం**

**రహదారులు, మౌలిక వసతుల మెరుగుదల**

**త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం**

**సీఎం చంద్రబాబు మరియు టిటిడి బోర్డు చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల**

**సీఎం రేవంత్, క్యాబినెట్‌కు**

**ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల**

**టిటిడి సహకారంతో వేగంగా**

**ఆలయ నిర్మాణం: మంత్రి తుమ్మల**












**తొలి అక్షరం/ఖమ్మం మే 6:** ఖమ్మం నగర ఆధ్యాత్మిక చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచే పరిణామం చోటుచేసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సహకారంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ బోర్డు అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ఎన్నో ఏళ్లుగా భక్తులు ఎదురుచూస్తున్న కల సాకార దశలోకి అడుగుపెట్టింది. తెలంగాణ ప్రభుత్వం ధ్వంసలాపురం రెవిన్యూ పరిధిలో కేటాయించిన 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రతిష్టాత్మక ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు. రాష్ట్ర క్యాబినెట్ ఇప్పటికే భూమి కేటాయింపుకు ఆమోదం తెలపగా, తాజాగా టీటీడీ బోర్డు కూడా అనుమతి ఇవ్వడంతో నిర్మాణానికి అన్ని మార్గాలు సుగమమయ్యాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి, రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వయం ఈ ప్రతిష్టాత్మక యత్నానికి బలంగా నిలిచాయి. తిరుమల తరహా దర్శనం, సదుపాయాలు ఖమ్మంలోనే అందుబాటులోకి రానుండగా, జిల్లా ‘చిన్న తిరుమల’గా రూపుదిద్దుకునే దిశగా ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చేపట్టనున్న శ్రీవారి ఆలయ నిర్మాణంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న భక్తుల కల సాకార కానుంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి పట్టుదల దైవచింతనతో ఈ మహత్తర కార్యానికి కీలక అడుగులు పడ్డాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాసుని ఆలయ నిర్మాణం పనులు వేగంగా ప్రారంభం కానున్నాయి. రెండు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఖమ్మం జిల్లా ఖిల్లాలో శ్రీనివాసుని నామస్మరణతో మారుమ్రోగనుంది. ఖమ్మం జిల్లాకు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా నూతన శోభను తీసుకువచ్చే కీలక పరిణామం చోటుచేసుకుంది. **ఫలించిన తుమ్మల కృషి....** ఈ మహత్తర ప్రాజెక్టు సాధనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, తిరుమల దర్శనానికి వెళ్లలేని వారికి స్థానికంగానే టీటీడీ తరహాలోనే టీటీడి వారి ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం ఏర్పాటు చేయాలని ఆయన నిరంతరం ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించడం ద్వారా ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది. **20 ఎకరాల్లో తిరుమల వాతావరణం...** ధ్వంసలాపురం పరిధిలో కేటాయించిన 20 ఎకరాల భూమిలో ఆలయంతో పాటు యాత్రికుల కోసం వసతి గృహాలు, కళ్యాణ మండపం, పార్కింగ్ సౌకర్యాలు, ధార్మిక కార్యకలాపాల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఖమ్మంలో తిరుమల తరహా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడనుంది. **రెండు రాష్ట్రాల సమన్వయం...** టీటీడీ బోర్డు ఆమోదం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో భూమి కేటాయింపుకు ముందడుగు వేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ మహత్తర కార్యం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. **అభివృద్ధికి నాంది...** టీటీడీ నిధులతో ఆలయ నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానుండగా, ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లాను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా కీలకంగా మారనుంది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు వ్యాపార రంగానికి కూడా ఊతం లభించనుంది. **టీటీడీ ఆమోదంతో ఖమ్మంలో ఆలయం...** ఖమ్మం జిల్లాలో భక్తుల దీర్ఘకాలిక ఆశ నెరవేరనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ బోర్డు ఆమోదం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో భూమి కేటాయింపుతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కానుంది. దీంతో ఖమ్మం, పరిసర ప్రాంతాల భక్తులకు తిరుమల తరహా దర్శన సౌకర్యాలు, ఆధ్యాత్మిక అనుభూతి స్థానికంగానే అందుబాటులోకి రానుంది. **సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోనున్న ఆలయం** టీటీడీ ప్రణాళికల ప్రకారం ఆలయాన్ని సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నారు. నిత్య కైంకర్యాలు, అర్చనలు తిరుమల విధానంలో నిర్వహించడంతో పాటు సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. భక్తులకు ఉచిత అన్నప్రసాదం, వసతి గృహాలు, విశాలమైన పార్కింగ్ స్థలాలు, ఆధునిక క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదం పంపిణీ వంటి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. శుచిత్వం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. **ప్రాంత అభివృద్ధికి ఊతం...** ఈ ఆలయ నిర్మాణం ద్వారా ఖమ్మం ప్రాంతానికి ఆర్థిక, సామాజికంగా ఊతం లభించనుంది. పర్యాటక రద్దీ పెరగడంతో స్థానిక వ్యాపారాలు చురుకుదనాన్ని సంతరించుకోనున్నాయి. ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు రహదారులు, మౌలిక వసతులు మెరుగుపడే అవకాశముంది. **తిరుమల శైలిలో నిర్మాణం....** టీటీడీ నిర్మించే ఆలయాలు సాధారణంగా తిరుమల శైలిని ప్రతిబింబిస్తాయి. ఖమ్మంలో కూడా అదే నమూనాలో ఆలయ నిర్మాణం చేపట్టే అవకాశం ఉంది. దీంతో భక్తులకు తిరుమల వాతావరణాన్ని ఇక్కడే అనుభవించే అవకాశం కలగనుంది. మొత్తంగా, టీటీడీ ఆమోదంతో ఖమ్మంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం భక్తి, అభివృద్ధి, ఆర్థిక పురోగతికి కొత్త దారులు తీసుకురానుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. **“ఖమ్మం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది...** త్వరలోనే టీటీడీ అధికారులతో సమావేశమై నిర్మాణ పనులను వేగవంతం చేస్తాం” అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. టీటీడీ బోర్డు ఆమోదంతో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి మార్గం సుగమమవడంతో, ఖమ్మం నగరం త్వరలోనే ఆధ్యాత్మిక కేంద్రమైన “చిన్న తిరుమల”గా రూపుదిద్దుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## తొలి అక్షరం రిపోర్టర్ కుమారుడి జన్మదిన వేడుకలు

**• అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 6:** నిజాంపేట్‌లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో తొలి అక్షరం రిపోర్టర్ తాడూరి సంపత్ కుమారుడు తాడూరి హరినాథ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పవన్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులతో చిన్నారిని ఆశీర్వదించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా స్వామివారి మెడలో అలంకరించిన పవిత్ర మాలను చిన్నారి హరినాథ్‌కు ధరింపజేసి ఆశీర్వదించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అర్చకులు పవన్ స్వామి మాట్లాడుతూ,“ఈ శుభదినమైన మే 6, 2026న జన్మదినం జరుపుకుంటున్న చిన్నారి హరినాథ్ జీవితంలో ప్రతి రోజు కూడా ఈరోజు లాగే ఆనందంగా, విజయవంతంగా ఉండాలని అభయ ఆంజనేయ స్వామివారి కృప ఉండాలి. ఈ సంవత్సరంలోనే కాదు, వచ్చే ప్రతి సంవత్సరంలో కూడా ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో, విద్యలో ప్రతిభ కనబరుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని మనసారా ఆశీర్వదిస్తున్నాను. స్వామివారి ఆశీస్సులు ఈ బాలుడికి ధైర్యం, జ్ఞానం, సద్గుణాలు ప్రసాదించి భవిష్యత్తులో గొప్ప వ్యక్తిగా ఎదగేలా మార్గనిర్దేశం చేయాలి” అని తెలిపారు.

## పుణ్య దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

**నెక్కొండ మండలం తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్**



**తొలి అక్షరం/నెక్కొండ మే 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో చెందిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి- యమునా రెడ్డి వారి పెళ్లిరోజు శుభాకాంక్షలు సొంటి రెడ్డి యమునరంజిత్ రెడ్డిమీరు నిండు నూరేళ్ళు సుఖః సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో వుండేలా మరెన్నో పదవులు అనుభవించాలని కోరుకుంటూ ఆ ఏడుకొండల స్వామిని,జై హనుమాన్ స్వామి వేడుకుంటూ మరొక్కసారి మీ పుణ్య దంపతులకు వివాహదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో చిన్న కొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగపురి చంద్రమౌళి గౌడ్, చింతల వేణుగోపాల్ గౌడ్ కొయ్యడ అయిలయ్య గౌడ్, ఆత్మకూరి ఎర్ర సారయ్య, కొయ్యడ రాజు, అన్నబోయిన రాజు, ఆత్మకూరు సతీష్ స్వామి, ఆత్మకూరు శ్రీనివాస్ ఎల్ ఐ సి,ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్. మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేర నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలి: ఎస్పీ వైద్యులు శబరీష్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 6:** నేర నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్ అధికారులు ఆదేశించారు. బుధవారం జిల్లాలోని నర్సింహులపేట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, రికార్డులను, విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న సిబ్బంది వివరాలు తెలుసుకొని, ప్రతి పోలీస్ సిబ్బంది విధి సమయాల్లో తప్పనిసరిగా స్టేషన్‌లో అందుబాటులో ఉండాలని, ప్రజలకు ఎప్పుడూ సులభంగా చేరుకునే విధంగా సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్ కేసులపై వేగవంతమైన చర్యలు తీసుకుని విచారణను నాణ్యతతో పూర్తి చేయాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. బీట్ వ్యవస్థను కచ్చితంగా అమలు చేస్తూ గ్రామాల్లో నేర నివారణ చర్యలను బలోపేతం చేయాలని, సీసీటీవీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ సాంకేతిక వనరులను సమర్థంగా వినియోగించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను శుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచడంతో పాటు మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్శన సమయంలో ఎస్సై బి. వెంకన్న, స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల షాద్‌నగర్‌లో ఉద్యోగ కల్పన కోర్సులు

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 06:** షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026 -27 సంవత్సరంలో బికాం రిటైల్ ఆపరేషన్స్ మరియు బిఎస్సి ఫార్మసిటికల్ సైన్స్ కోర్సులను ప్రభుత్వము ప్రవేశపెట్టిందని ప్రిన్సిపాల్ డాక్టర్ కమల మరియు వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు కోర్సుల వివరాలను తెలియజేశారు. ఇవి అప్రెంటిస్‌షిప్ ఆధారిత డిగ్రీ కోర్సులు. ఇవి విద్యార్థుల నైపుణ్యాలను పెంచడానికి మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి రూపొందించిన డిగ్రీ కోర్సులు. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా విద్యార్థులకు స్టైపెండ్ లభిస్తుంది. ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీ పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్ తో పాటు ఉద్యోగం తీసుకుని వెళ్తారు. బికాం రిటైల్ ఆపరేషన్స్అనేది రిటైల్ రంగంలో అవసరమైన మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ నైపుణ్యాలను అందించే ఒక ప్రత్యేక డిగ్రీ కోర్సు. ఈ కోర్సు తర్వాత రిలయన్స్ ఫ్రెష్, స్మార్ట్, ట్రెండ్స్, టాటా గ్రూప్ , వెస్ట్ సైడ్, స్టార్ బజార్ ,బిగ్ బజార్, అదిత్య బిర్లా రిటైల్ ,మోర్, డీ-మార్ట్,అవెన్యూ సూపర్, వంటి సూపర్ మార్కెట్లలో మరియు అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్ వంటి లాజిస్టిక్స్ మరియు వేర్‌హౌస్ ఆపరేషన్స్ సంస్థల లో ఉద్యోగాలు పొందవచ్చును. ఇందులో 1.స్టోర్




మేనేజర్ : రిటైల్ అవుట్‌లెట్ రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడం. 2.రిటైల్ ఆపరేషన్స్ మేనేజర్ : సరఫరా గొలుసు మరియు కార్యకలాపాలను పర్యవేక్షించడం 3.మెర్చండైజర్ : ఉత్పత్తుల ప్రదర్శన మరియు స్టాక్ మేనేజ్‌మెంట్‌ను ప్లాన్ చేయడం. 4.ఇన్వెంటరీ ఆఫీసర్: స్టాక్ స్థాయిలను నిర్వహించడం. 5.కస్టమర్ సర్వీస్ మేనేజర్ : కస్టమర్ సంతృప్తిని పర్యవేక్షించడం. 6.బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్: కస్టమర్ల బిల్లింగ్ విషయాలను చూడడం వంటిఉద్యోగ స్థాయిలు ఉంటాయి. బీఎస్సీ ఫార్మాస్యూటికల్ సైన్స్ చదివిన విద్యార్థులకు ఫార్మా రంగంలో అద్భుతమైన ప్లేస్‌మెంట్ అవకాశాలు ఉన్నాయి. హెటెరో డ్రగ్స్ ,డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ ,అరబిందో ఫార్మా, సువెన్ లైఫ్ సైన్సెస్,ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ ,జుపిటర్ బయోసైన్సెస్, సనోఫీ , ఎమ్క్యూర్ వంటి ప్రముఖ ఫార్మా కంపెనీల లో ఉద్యోగాలు పొందవచ్చును. ఈ కంపెనీలలో 1.క్లినికల్ ఫార్మసిస్ట్ : రోగులకు సలహాలు, ఔషధాల పర్యవేక్షణ. 2.రీసెర్చ్ సైంటిస్ట్ : కొత్త మందుల పరిశోధన, ఫార్ములేషన్ అభివృద్ధి. 3. క్వాలిటీ కంట్రోల్ : మందుల నాణ్యతను పరీక్షించడం. 4.ప్రొడక్షన్ ఆఫీసర్ : మందుల తయారీ ప్రక్రియను నిర్వహించడం, వంటి ఉద్యోగ స్థాయిలు ఉంటాయి. బీకాం రిటైల్ ఆపరేషన్స్, బీఎస్సీ ఫార్మసూటికల్స్ సైన్స్ కోర్సులలో ఈ ప్రాంత విద్యార్థులు అడ్మిషన్ పొంది ఉద్యోగ భద్రత పొందవచ్చును.

# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ 21వ వార్షికోత్సవం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే 6:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని మాదా శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ 21వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు,శాంతి కళ్యాణ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం నుండే ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బ్రహ్మశ్రీ శిష్య బృందం ఆధ్వర్యంలో సుప్రభాత సేవతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం మూలవిరాట్టులకు పంచామృత అభిషేకములు, గణపతి పూజ,పుణ్యాహవాచనం నిర్వహించారు. ప్రధాన కలశస్థాపన, బ్రహ్మ పీఠ ఆవాహన చేసిన అనంతరం సకల దేవత హోమములు, పూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. వార్షికోత్సవంలో భాగంగా శ్రీ గోవింద మాంబదేవి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శాంతి కళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. ఈ కళ్యాణానికి ఇటికేల వేణు - వీణ దంపతులు భక్తిశ్రద్ధలతో పుస్తె మట్టెలను సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రామగిరి విక్రమ్ శర్మ, రాగి భాస్కరాచార్యులు భక్తుల సమక్షంలో ఈ కళ్యాణ క్రతువును అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా నైవేద్యం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ మరియు భక్తులకు ఆశీర్వచనములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి పూర్ణాచారి, కోశాధికారి అలుగోజు చంద్రశేఖరచారి, ఉపాధ్యక్షులు బోగోజు సదానంద చారి, పబ్బోజు వెంకటాచారి అలాగే సహాయ కార్యదర్శులు అబ్బనపురి పూర్ణాచారీ, రాగి శ్రీనివాసచారి, గజ్జెల వెంకటేశ్వర్లు, మహిళా కమిటీ సభ్యులు ఇటికేల విజయలక్ష్మి, సిరికొండ సరస్వతి, కల్లూరి కళావతితో పాటు కమిటీ సభ్యులు కల్లూరి యాదగిరి, రుద్రోజు రవికాంత్, పూసాల భాస్కరాచారి, చేన్నోజు విజయ్ కుమార్, రాగి వీరభద్ర చారి, కల్లూరి శ్రీనివాసచారి, పబ్బోజు కళాధరచారి, కల్లూరి ప్రకాష్, కేసోజు శివప్రసాద్ ఆచార్యులు, ఇటికేల రాంబాబు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

- వెల్‌జర్ల గ్రామ సర్పంచ్ రాత్లావత్ బాబు నాయక్
- వెల్జర్లలో వికలాంగురాలు గొర్ల సుమిత్ర ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 06:** షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం వెల్జర్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మంజూరైన గృహాన్ని వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ గ్రామ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా లబ్ధిదారులు గొర్ల సుమిత్ర కు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదల సంక్షేమం దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం ద్వారా అనేక మంది పేదలు సంతోషంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోంది. ఈ పథకం కింద నిర్మించబడిన వికలాంగురాలు అయిన గొర్ల సుమిత్ర నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్ బాబు నాయక్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను నిజం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఎంతో మంది నిరాశ్రయులకు స్థిర నివాసం లభిస్తోంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని" తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని సర్పంచ్ ఆర్ బాబు నాయక్ వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు గొర్ల సుమిత్ర మాట్లాడుతూ.. వికలాంగు రాలు అయిన నాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే విర్ల పల్లి శంకర్ స్థానిక సర్పంచ్ ఆర్ బాబు నాయక్ కు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు జాంగారి రవి, కటికెల మంగమ్మ తిరుపతి యాదవ్, పాత్లావత్ సుజాత రఘు నాయక్, ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్ ,గ్రామ వార్డు సభ్యులు తుప్పరీ వనజ కుమార్, దొడ్డి లక్ష్మి రవీందర్, వట్టెల ప్రవలిక మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, సీనియర్ నేతలు అనిమి గణేష్ గౌడ్, వాడ్యాల మధుసూధన్ రెడ్డి, కావాలి నర్సింహులు, కెవి ఎం, కావాలి యాదయ్య, దొడ్డి రామదాసు, దొడ్డి రవీందర్,తుప్పారి కుమార్,తుప్పారి రమేష్, అనిమి అఖిల్ గౌడ్, వట్టెల మహేష్ యాదవ్, పల్లటి ప్రవీణ్, దామర్ల పల్లి యాదయ్య,దొడల రఘుపతి యాదవ్, చంద్ర శేఖర్, బాల కిష్టయ్య, రోశయ్య, తదితరులు పాల్గొన్నారు

# పిల్లల ఆరోగ్యానికి రక్షణ కవచం..టీకాలు తప్పనిసరి

**- ముత్తోజిపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం**

**- జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ పర్యవేక్షణ**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),మే6:** ప్రజారోగ్యాన్ని కాపాడడమే వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన బాధ్యతని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశాల మేరకు, భానోజీపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముత్తోజిపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన బుధవారం పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ.... చిన్నారులకు సకాలంలో టీకాలు ఇప్పించడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కల్పించవచ్చని పేర్కొన్నారు. టీకాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆయన పలు సూచనలు చేశారు.

### టీకాలతో దూరమవ్వనున్న వ్యాధులు ఇవే..

టీకాలు తీసుకోవడం ద్వారా క్షయ (టిబి), పోలియో, కామెర్లు, కంఠసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా వంటి ప్రమాదకర వ్యాధులతో పాటు శ్వాసకోశ సంబంధిత సమస్యలు, తీవ్ర నీళ్ల విరోచనాలు, అంధత్వాన్ని నివారించవచ్చని వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వరకు ప్రభుత్వం సూచించిన పట్టిక ప్రకారం ఆయా వయస్సుల్లో తప్పనిసరిగా టీకాలు ఇప్పించాలని కోరారు.

### వేసవిలో జాగ్రత్తలు వహించాలి:

ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో వేసవి కాలంలో సాధారణంగా నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయని, వీటిని అరికట్టడానికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి. కలుషితం కాని ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు తీసుకోవాలి. అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలి.

### వడదెబ్బపై అప్రమత్తత అవసరం:

### హెల్త్ ఎడ్యుకేటర్ వసంత

హెల్త్ ఎడ్యుకేటర్ వసంత మాట్లాడుతూ....ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వడదెబ్బ తగిలిన వారు వెంటనే ఓఆర్ఎస్,కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు బయటకు రావద్దని, బయటకు వెళ్లేవారు గొడుగు, టోపీ, రుమాలు ధరించాలని కోరారు.

### మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ:

ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న 'ఆరోగ్య మహిళ' క్లినిక్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఉచిత పరీక్షలు, చికిత్సలు చేయించుకోవడంతో పాటు పౌష్టికాహారం తీసుకుంటూ రక్తహీనతను నివారించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పద్మ, రజిత, ఆశ కార్యకర్త ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గోశాలలకు వరి గడ్డి అందజేసిన కేతినేని చలపతిరావు

- సండ్ర వెంకటవీరయ్య వివాహ వార్షికోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం

**తొలి అక్షరం/తల్లాడ, మే 6:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వివాహ వార్షికోత్సవం సందర్భంగా అంజనాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కేతినేని చలపతిరావు ఖమ్మంలోని గోశాలకు వరి గడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కేతినేని చలపతిరావు మాట్లాడుతూ పశువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పశుసంరక్షణకు తోడ్పాటు అందించవచ్చని, ఇది సమాజానికి ఎంతో మేలుచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ కృష్ణయ్య, రాంబాబు, వెంకటరామారావు, వెంకన్న, కృషయ్య, రామారావు తదితరులు పాల్గొని తమ సహకారం అందించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గోశాల నిర్వాహకులు కేతినేని చలపతిరావు కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సమాజ సేవలో ఒక మంచి అడుగుగా నిలిచింది.

# రైతుల సంక్షేమానికి కృషి చేస్తా...

**పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే6:** రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తెలిపారు. హైకోర్టు ఆదేశానుసారం పిఎసిఎస్ పాలకవర్గాలను పునరుద్ధరించిన నేపథ్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.....రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. మండలంలోని తొర్రూరు పెద్దవంగర మండలాల్లో 31 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తొర్రూరు, సోమారం గ్రామాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 1.9 లక్షల క్వింటాళ్ల ధాన్యం కాంటా అయిందని, 31 వేల క్వింటాళ్ల ధాన్యం తరలించినట్లు తెలిపారు. రైతులకు అకాల వర్షాల భయం ఉందని, రైతులు అధైర్య పడవద్దని, పిఎసిఎస్ అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. రవాణా సమస్యను అధిగమిస్తామని, కాంటా అయిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లుకు తరలించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ సర్పంచులు సహకరించాలని కోరారు. త్రాగునీరు, ఇతర చిన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు సహకరించాలని తెలిపారు. రైతు పక్షపాతిగా వ్యవహరిస్తానని, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్లు జక్కుల పాపిరెడ్డి, వల్లపు లింగయ్య, అనపురం రవి, యనమల ప్రమీల, సర్పంచులు కొమురవెల్లి లింగమూర్తి, నలుగురి రామలింగం, సహదేవ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబర్‌పేట్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

**తొలి అక్షరం/అంబర్‌పేట్, మే 06:** అంబర్‌పేట్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కార్యాలయం బుధవారం అంబర్‌పేట్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లైఫ్‌టైమ్ గౌరవ అధ్యక్షుడు కె. వెంకట రమణ రెడ్డి, అధ్యక్షుడు శ్రీధర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గోవింద్ సింగ్, రేణుక, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ముందుండి విజయవంతంగా నిర్వహించారు. అధ్యక్షుడు ఎన్. రమేష్, ప్రధాన కార్యదర్శి ఎస్. రామకాంత్, ఖజాంచి బొగా శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యెల్లంకి కిషోర్ కుమార్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ప్రవీణ్, పాండురంగ స్వామి, తదితర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చిన్న రిటైలర్ల అభివృద్ధి, కెమిస్టుల ఐక్యత మరియు నైతిక ఔషధ వ్యవస్థకు అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ తరఫున ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులకు, అతిథులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.





# నితిన్ కొత్త సినిమా మొదలైంది..

యంగ్ హీరో నితిన్ తన కొత్త సినిమాను నేడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఈ చిత్రం రూపొందనుంది. హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమాలతో ఈ ప్రాజెక్ట్‌ను వైభవంగా మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి చిత్ర యూనిట్ సభ్యులు హాజరయ్యారు.

ఈ సినిమాతో సోము నర్రి అనే కొత్త దర్శకుడు టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. నితిన్ సరసన 'అశోకవనంలో అర్జున కళ్యాణం' ఫేమ్ రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందించనున్నారు.

ప్రస్తుతం ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ఈ నెల రెండో వారం నుంచి మొదలుపెట్టాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. వరుస విజయాలతో జోరుమీదున్న సితార సంస్థ, ఈ చిత్రంతో నితిన్‌కు ఒక మంచి కమర్షియల్ హిట్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. త్వరలోనే సినిమా టైటిల్, ఇతర నటీనటుల పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.

# కొత్త జానర్‌లో నారా రోహిత్..

## ఒక పోస్టర్‌తోనే హైప్




రీసెంట్ గా సుందరకాండ సినిమాతో వినోదభరితమైన ప్రదర్శన ఇచ్చిన ఆయన, ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. దీఎ: రాత్రీుఝుఅఱ ఋుఎంష్ట్రఎఱ రాత్రీబఅస్త్రుత్రీుజూబ । 6 మీుఎ 2026 3:12ూవీ ూష్ట్రుతీవ: టాలీవుడ్‌లో కొత్త కాన్సెప్ట్‌లకు ప్రేక్షకుల నుండి వస్తున్న ఆదరణ మధ్య, యంగ్ హీరో రోహిత్ నారా తన కెరీర్‌ను మరింత వైవిధ్యంగా మలుచుకునే దిశగా ముందడుగు వేస్తున్నారు. రీసెంట్ గా సుందరకాండ సినిమాతో వినోదభరితమైన ప్రదర్శన ఇచ్చిన ఆయన, ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. చ=చీ23 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా రోహిత్ కొత్త జానర్‌లో తన సామర్థ్యాన్ని చూపించాలనే ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా, డెబ్యూ డైరెక్టర్ చినిమిల్లి మణికుమార్‌తో ఆయన కాంబినేషన్ కుదరడం ఈ ప్రాజెక్ట్‌కు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తోంది.ఈ మూవీ అనౌన్స్‌మెంట్ పోస్టర్ రిలీజైన వెంటనే సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. షౌటింగ్ సూన్ సరికొత్త ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్, సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. సాధారణంగా టీజర్ లేదా ఫస్ట్ లుక్ ద్వారా హైప్ క్రియేట్ చేసే ట్రెండ్ మధ్య, కేవలం ఒక పోస్టర్ ద్వారానే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం ఈ టీమ్ స్ట్రాటజీని ప్రత్యేకంగా నిలబెడుతోంది. పోస్టర్‌లో కనిపిస్తున్న కలర్ ఫుల్ డిజైన్ చూస్తుంటే ఇదొక ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ అనే సిగ్నల్స్ ను ఇస్తోంది. దీంతో, కథలో ఎమోషన్‌తో పాటు ఎంటర్టైన్‌మెంట్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఉంటుందని అంచనాలు పెరుగుతున్నాయి.ఈ ప్రాజెక్ట్‌ను కరణ్ సి ప్రొడక్షన్స్ ూశ్రా బ్యానర్‌పై భరత్ చౌదరి నిర్మిస్తున్నారు. కొత్త డైరెక్టర్ తో సినిమా చేయడం ఒక రిస్క్ అయినప్పటికీ, కంటెంట్‌పై నమ్మకంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్‌లో రీసెంట్ గా కొత్త దర్శకులు వినూత్న కథలతో మంచి విజయాలు సాధిస్తున్న నేపథ్యంలో, కూడా ఆ జాబితాలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రోహిత్ నారా కెరీర్ పరంగా చూస్తే, ఇదొక కీలక మలుపుగా మారవచ్చని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. త్వరలోనే శుభ ముహూర్తంతో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. షూటింగ్ మొదలయ్యాక ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్ వివరాలను వెల్లడించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం టైటిల్ కూడా ఫిక్స్ కాలేదు కాబట్టి, టీమ్ ప్లానింగ్ దశలోనే ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించడం గమనార్హం. మొత్తానికి, చ=చీ23 ఒక సాధారణ సినిమా ప్రకటనగా కాకుండా, కంటెంట్ ఆధారంగా హైప్ సృష్టించే కొత్త ట్రెండ్‌కు నాంది పలికే ప్రాజెక్ట్‌గా కనిపిస్తోంది. మరి ఈ సినిమాతో నారా రోహిత్ ఆడియన్స్ ను ఏ మేర ఆకట్టుకుంటారో చూడాలి.

# నేహా శెట్టి అందాల వర్షం..



'డీజే టిల్లు' సినిమాతో యూత్ గుండెల్లో 'రాధిక'గా ముద్ర వేసుకున్న నేహా శెట్టి, తన గ్లామర్‌తో నెటిజన్లను మెస్మరైజ్ చేస్తోంది. తాజాగా మాల్దీవుల సముద్ర తీరాన వైట్ డ్రెస్‌లో మెరిసిపోతూ కొన్ని క్రేజీ ఫోటోలను షేర్ చేసింది. "కాట్ ఏ వైబ్ బై ది సీ" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్, ఆ ఫోటోల్లోని ఆమె స్టైలిష్ లుక్ ఇప్పుడు ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్నాయి. అవకాశాల కోసం ఎదురుచూస్తున్నా, సోషల్ మీడియాలో మాత్రం నేహా తన క్రేజ్‌ను అస్సలు తగ్గించుకోవడం లేదు. ఆ విశేషాలు చూద్దాం

వేసవి తాపాన్ని తగ్గించడానికి నేహా శెట్టి సముద్ర తీరాన్ని ఎంచుకుంది. ఈ ఫోటో షూట్‌లో ఆమె ధరించిన తెల్లటి డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'స్టిచ్డ్ అల్మారీ' అనే బ్రాండ్ రూపొందించిన ఈ కస్టమ్ మేడ్ అవుట్‌ఫిట్‌లో నేహా ఎంతో అందంగా కనిపిస్తోంది. ఇక కట్-అవుట్ డిజైన్, కింద వైపు సముద్ర అలల కదలికలను తలపించేలా ఉన్న ఫ్రింజ్డ్ హెమ్ లైన్ ఆమెకు పక్కా రిసార్ట్ వేర్ లుక్‌ను ఇచ్చాయి. ఈ డ్రెస్ నేహా బాడీ లాంగ్వేజ్‌కు సరిగ్గా నప్పింది.'రాధిక'గా గుర్తింపు.. ఆపై ఒడిదుడుకులు: ఆకాష్ పూరి 'మెహబూబా' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నేహాకు, అసలైన గుర్తింపు ఇచ్చింది మాత్రం సిద్ధు జొన్నలగడ్డ సరసన నటించిన 'డీజే టిల్లు' చిత్రమే. ఇక అందులో రాధిక పాత్ర ఎంత పాపులర్ అయ్యిందో మనందరికీ తెలిసిందే. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించినా, అవి ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. దీంతో ఈ అమ్మడికి మెల్లగా అవకాశాలు తగ్గాయి. అయితేనేం, సోషల్ మీడియా ద్వారా నిరంతరం ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంటూ తన గ్లామర్ పవర్ చూపిస్తోంది.

నేహా శెట్టికి పవన్ కళ్యాణ్ మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఓజీ'లో ఒక స్పెషల్ సాంగ్ చేసే అవకాశం వచ్చింది. అయితే అక్కడ ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడింది. ఇక సినిమా లెంగ్త్ ఎక్కువ కావడంతో ఎడిటింగ్‌లో నేహా చేసిన స్పెషల్ సాంగ్‌ను చిత్ర యూనిట్ తొలగించాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆ పాటను యూట్యూబ్‌లో విడుదల చేసినప్పటికీ, సినిమాలో ఉంటే వచ్చే ఆ క్రేజ్ మాత్రం రాలేదు. ఇక అయినప్పటికీ నేహా నిరాశ చెందకుండా తన ప్రయత్నాలు కొనసాగిస్తోంది. సరైన బ్రేక్ కోసం ఎదురుచూపులు: ప్రస్తుతం నేహా శెట్టి టాలీవుడ్‌లో ఒక మంచి హిట్ కోసం ఎదురుచూస్తోంది. తనలోని నటనను, గ్లామర్‌ను ప్రూవ్ చేసుకునే అవకాశం వస్తే మళ్ళీ ఫామ్‌లోకి రావాలని ఆశిస్తోంది. అందుకే ఎప్పటికప్పుడు సరికొత్త ఫోటో షూట్లతో మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక తాజాగా ఆమె పంచుకున్న ఈ బీచ్ ఫోటోలకు నెటిజన్లు "రాధికా.. అదిరిపోయావ్", "బ్యూటిఫుల్ వైబ్" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. గ్లామర్ విషయంలో నేహా శెట్టికి పోటీ ఇచ్చేవారు తక్కువనే చెప్పాలి.

# జన నాయగన్ ఊపిరి పీల్చుకో

దళపతి విజయ్ తమిళనాడు సీఎం పీఠాన్ని దక్కించుకోవడంతో -జన నాయగన్- ఊపిరి పీల్చుకుంటుందా? అష్టదిగ్భందనానికి గురైనా జన నాయగన్ దిగ్భందనాన్ని తొలగించుకుని బయటకు రాబోతుందా? అంటే అవుననే అనాలి. గత కొంతకాలంగా -జన నాయగన్- విడుదల విషయంలో రకరకాల రాజకీయ, న్యాయ పరమైన, సాంకేతిక సమస్యలు ఎదురైన సంగతి తెలిసిందే. తాజాగా స్వయంగా కథానాయకుడే రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి మార్గం సుగమం అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. -జన నాయగన్- సినిమా గత ఏడాదే రిలీజ్ అవ్వాలి. కానీ అందులోని కొన్ని రాజకీయ అంశాలు , డైలాగులు అప్పటి ప్రభుత్వాలకు కంటగింపుగా మారాయనే ప్రచారం జరిగింది. సెన్సార్ బోర్డు దగ్గర నుండి థియేటర్ల కేటాయింపు వరకు సినిమా అడుగడుగునా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది.

సినిమా పేరులోనే -ప్రజా నాయకుడు- అనే అర్థం ఉండటం అది విజయ్ రాజకీయ ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఉండటంతో అప్పట్లో ఈ చిత్రాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని అభిమానులు ఆరోపించారు. తాజాగా తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు చేపట్టడం సినిమాకు అతిపెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. సినిమా విడుదలకు కావాల్సిన అనుమతులు, పంపిణీ వ్యవస్థలో ఉండే ఇబ్బందులు అత్యంత వేగంగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి సినిమా అంటే సహజంగానే అంచనాలు ఆకాశంలో ఉంటాయి. గతంలో ఎన్టీఆర్, ఎంజీఆర్ వంటి దిగ్గజాలు కూడా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వారి సినిమాలు సంచలనాలు సృష్టించాయి. తాజాగా విజయ్ విషయంలోనూ అదే పునరావృతమయ్యేలా కనిపిస్తోంది. దీంతో ఈ సినిమా విడుదల తేదీపై కోలీవుడ్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. విజయ్ రాజకీయ విజయానికి గుర్తుగా లేదా ఆయన పాలనలో తీసుకునే కీలక నిర్ణయాలకు అనుగుణంగా ఓ ప్రత్యేకమైన రోజున జన నాయగన్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేసే అవకాశం లేకపోలేదు. ఈ చిత్రం ద్వారా ఆయన చెప్పాలనుకున్న సామాజిక సందేశం ఇప్పుడు నేరుగా ప్రజల్లోకి వెళ్తుందని ఇది ఆయన రాజకీయ ప్రయాణానికి కూడా మరింత బలాన్ని ఇస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి కేవలం తమిళనాడులోనే కాకుండా విజయ్‌కున్న గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సినిమాకున్న అడ్డంకులు తొలగిపోవడమే కాకుండా ప్రభుత్వ మద్దతు కూడా పరోక్షంగా ఉండే అవకాశం ఉండటంతో థియేటర్ల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతాయి. -జన నాయగన్- విడుదలైతే ఇదొక సినిమా మాత్రమే అవ్వదు. ఒక నాయకుడి విజయోత్సవంగా మిగిలిపోతుందని ఫ్యాన్స్ సంబర పడుతున్నారు. కోర్టు వివాదంలో ఉన్న ఈ సినిమా అక్కడా వేగంగానే క్లియరెన్స్ తెచ్చుకునే అవకాశం ఉంది. ఇక -జన నాయగన్- చిత్రానికి కాలం కలిసొచ్చిందనే చెప్పాలి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరైన సమయం వచ్చినప్పుడు విజయం దానంతట అదే వస్తుందనే దానికి ఈ సినిమానే ఉదాహరణ. విజయ్ ముఖ్యమంత్రి కావడంతో ఈ సినిమాకు ఉన్న క్రేజ్ రెట్టింపు అయింది. త్వరలోనే వెండితెరపై -జన నాయగన్- సందడి మొదలు కానుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయి రికార్డులను తిరగరాస్తుందో చూడాలి.



# 'మైసా' కీలక షెడ్యూల్ పూర్తి.. గిరిజన యువతిగా రష్మిక!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే చిత్రం 'మైసా'కు సంబంధించి కీలక షెడ్యూల్ పూర్తి చేశారు. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం కేరళలో జరిగిన సుదీర్ఘ షెడ్యూల్ తాజాగా ముగిసింది. ఈ విషయాన్ని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన టీమ్‌తో కలిసి దిగిన ఒక చిన్న వీడియోను పోస్ట్ చేసి, ప్రాజెక్ట్ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సినిమాలో రష్మిక మొదటిసారిగా ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. ఇందులోని హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. అక్కడ రోజూ 8 గంటలకు పైగా కఠినమైన శిక్షణ పొందినట్లు తెలుస్తోంది. యాక్షన్-ప్యాక్డ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం పేర్కొంది. 'మైసా' చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు రష్మిక మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతి సనన్‌లతో కలిసి 'కాక్‌టెయిల్ 2'లో నటిస్తున్నారు. ఇది ఈ ఏడాది జూన్ 19న విడుదల కానుంది. అలాగే విజయ్ దేవరకొండతో కలిసి 'రణబాలి' అనే పీరియడ్ డ్రామాలో

